# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 350 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 27 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం

భద్రాచలం, జులై 26 (నమస్తే ఉదయం)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు- వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. కాగా, దుమ్ముగూడం మండలం పర్ణశాల వద్ద పర్యాటక ప్రదేశం నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. దీంతో పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు.



## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

**'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే**

**ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం**

**మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు**

**ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్‌కు రెండో స్థానం**

న్యూఢిల్లీ, జులై 26 (నమస్తే ఉదయం)

ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు. ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.




## విద్యారంగంలో సమూల మార్పు కోసం కృషి

**సకల భావజాల మదనమే నిజమైన యూనివర్సిటీ**

**ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవం డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, జులై 26 (నమస్తే ఉదయం)

విద్యారంగం సమూల మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం జరిగిన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గత పదేళ్ల యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం లేదు.. ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్లు లేవు.. యూనివర్సిటీలు నిర్వీర్యం కాకూడదనే తమ ప్రభుత్వం రాగానే సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాం, ప్రొఫెసర్ల నియామకం ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం లేని విద్య మూలంగా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని భావించిన తమ ప్రభుత్వం మొట్టమొదటి స్కిల్ యూనివర్సిటీని ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 100 ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. కోటి ఉమెన్స్ కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి భవన నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచి బెస్ట్ డాక్టర్లతో మెనూ రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో

..మిగతా 2లో

## ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి

**జైపాల్‌రెడ్డి లేకుంటే తెలంగాణ సాకారం అయ్యేదే కాదు**

**జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో మా ప్రభుత్వం నడుస్తోంది : సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్‌లో సూదిని జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవం**

**పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**మోహన్ గురుస్వామికి అవార్డు ప్రదానం**



హైదరాబాద్, జులై 26 (నమస్తే ఉదయం)

తెలంగాణ కోసం సూదిని జైపాల్‌రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియాగాంధీ కూడా ఓసారి చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో సూదిని జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జైపాల్ రెడ్డి స్మారక కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా పిలవడం సంతోషంగా ఉందని అన్నారు. జైపాల్‌రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో 40 ఏళ్లపాటు జైపాల్‌రెడ్డి అజాతశత్రువుగా ఉన్నారని గుర్తు చేశారు. సమాచారహక్కు చట్టం రావడంలో జైపాల్‌రెడ్డి కృషి ఎంతో ఉందని, సంస్కరణల అమలుకు కూడా జైపాల్‌రెడ్డి ఎంతో తాపత్రయపడేవారని కొనియాడారు.

జైపాల్‌రెడ్డి లేకుంటే ప్రత్యేక తెలంగాణ సాకారం అయ్యేదే కాదు : కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, తెలంగాణ నుంచి పీవీ నరసింహారావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్‌రెడ్డి మాత్రమేనని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ధనప్రవాహం తగ్గాలని జైపాల్‌రెడ్డి చెప్తుండే వారని గుర్తు చేశారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని తాము ముందుకు తీసుకెళ్తామని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర ఎన్నటికి మరువలేనిదని, జైపాల్‌రెడ్డి

..మిగతా 2లో

## నీళ్ల కోసం మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం



**నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి**

**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**

**కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**

**బనకచర్ల ప్రాజెక్టుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్**

హైదరాబాద్, జులై 26 (నమస్తే ఉదయం)

గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు.

## బీజేపీ, రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**రేవంత్ రెడ్డి బావమరిదికి బీజేపీ ప్రభుత్వం అమృత్ కాంట్రాక్టు**

**బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రేవంత్ ప్రభుత్వం రోడ్ కాంట్రాక్టు**

**రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్.. ఇద్దరి బాగోతాన్ని బయటపెట్టానన్న కేటీఆర్**



హైదరాబాద్, జులై 26 (నమస్తే ఉదయం)

దేశంలో ఎక్కడా జరగని అవినీతిపూరిత రాజకీయ కుమ్మక్కు తెలంగాణలో జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1,137 కోట్ల అమృత్ కాంట్రాక్టు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం, దౌర్భాగ్యపు దందా ఇంకొకటి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరి బాగోతాన్ని తాను బయటపెట్టడంతో వారిద్దరూ కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు వేస్తున్నారని, దానికి రూ.1,660 కోట్ల కాంట్రాక్టు అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. హెచ్‌సీయూ భూములు తాకట్టు పెట్టి రూ. 10 వేల కోట్లు దోచుకున్న దారుణమైన పనికి సహకరించినందుకు ఒక రోడ్డును సృష్టించారని ఆరోపించారు. తాను ఇదివరకు చెప్పింది ఇప్పుడు నిజమైందని వ్యాఖ్యానించారు. ఆ పార్టీల దొంగతనం బయటపడటంతో ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు పనికిరాని కట్టుకథలు చెబుతున్నారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించడం, కాంట్రాక్టులు అనుకున్న వారికే కట్టబెట్టడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన పేర్కొన్నారు.

# పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే ఉయాల'లో వదిలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పసివాణ్ణి లాలించిన కలెక్టర్ సతీమణి**

**భావోద్వేగానికి గురైన కలెక్టర్ దంపతులు**

**ప్రతీ జీవికి జీవించే హక్కు ఉంది**

**మానవత్వంగా వ్యవహారించాలని హితవు**

జనగామ, జులై 26 (నమస్తే ఉదయం): కళ్ళు తెరవని పసిబిడ్డ ను మానవత్వం, కనికరం లేని ఓ తల్లి వదిలి వెళ్ళిపోతే.... విషయం తెలిసిన ఓ అమ్మ మనసు ఆ బిడ్డ పైకి లాగింది.బిడ్డ ఆరోగ్యం ఎలా ఉందొ... ఒక్కసారి ఆ బిడ్డను చూడాలని... ఒక్కసారి తన వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆ అమ్మ. ఆ అమ్మ మరెవరో కాదు.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సతీమణి డాక్టర్ సయ్యద్ అమ్రిన్ . జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో 9 రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన నవజాత మగ శిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసిఎచ్), జనగాంలో వైద్య పర్యవేక్షణలో ఉన్న విషయం తెలిసిందే... శుక్రవారం రాత్రి ఆ పసి బిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసిఎచ్ ని సందర్శించారు ఆ బిడ్డ ను చూడాలని ఆనాడే..కలెక్టర్ దంపతులు అనుకున్నప్పటికి.... అప్పుడే పుట్టిన బిడ్డ.. అందులోను.. ఎలాంటి కనీస వైద్యం అందని ఆ బిడ్డ కి ఇన్ఫెక్షన్ లు సోకే అవకాశాలు ఉన్న నేపథ్యంలో..మెరుగైన వైద్యం అందిన తరువాత...శుక్రవారం రాత్రి బిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసిఎచ్ కి వచ్చారు ముందుగా శిశువును కలెక్టర్ సతీమణి.. కాసేపు తన వొడిలోకి తీసుకోని లాలించింది తాను కూడా ఒక చిన్నారి కి తల్లి కదా.. పసి



పసిపాపను ఒడిలో పెట్టుకున్న కలెక్టర్ సతీమణి డాక్టర్ అమ్రిన్

బిడ్డ కి తల్లి అవసరం ఎంత అవసరమో తెలుసుకొని... బావోద్వేగానికి లోను అయ్యింది.. ఎంతో ముద్దుగా ఉన్న ఆ బిడ్డ ను చూసి.. ఓ పక్క సంతోషం తో.. మరో పక్క బాధతోనే...బిడ్డ కు తానే స్వయం గా అమ్మ గా పాలు తాపించింది.బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని.. అలాంటి బిడ్డలను అనాథ గా వదిలి వెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితి, చికిత్సపరమైన వివరాలను డాక్టర్లు, వైద్య సిబ్బందితో కలెక్టర్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయాల (బేబీ క్రాడిల్ పాయింట్)ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే ' లిఉయాల'లో వదిలి వెళ్లాలని... వారి వివరాలను గొప్యంగా పెట్టడం జరుగుతుందని... అంతేగాని ఎక్కడ పడితే అక్కడ పసి బిడ్డలను వదలడం సమంజసం కాదన్నారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉ ంటుందని... పిల్లలు అవసరం లేని వాళ్ళు.. నవజాత శిశు వులని ఊయలలో వదిలేయలని అధికారులు అక్కున చేర్చుకొని.. ప్రభుత్వం వారికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు .అలాగే, ఎవరికైనా పిల్లల్ని అప్పగించాల్సిన పరిస్థితి ఉంటే, లిచైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డీసీపీయూ) ని సంప్రదించవచ్చని , చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా www.cara.wcd.gov.in ద్వారా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను అనుసరించవచ్చని తెలిపారుపిల్లలను అనధికారికంగా దత్తత ఇవ్వడం/తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం %-% 2015 ప్రకారం నేరమని..ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గరిష్టంగా 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా ▯1,00,000 జరిమాన విధించవచ్చన్నారు ఈ కార్యక్రమం లో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి. ఫ్లోరెన్స్, డా. యశ్వంత్ పెడియాట్రిషన్, నీలిమ నర్సింగ్ ఆఫీసర్ (ఎంసిఎచ్), డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీవో) రవికాంత్, చైల్డ్ హెల్ప్‌లైన్ ( 1098) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్, ఎంసిఎచ్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మత రాజకీయాలతో దేశాభివృద్ధికి విఘాతం

**సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు**

**కార్పొరేట్ సంపన్నులకు రాయితీలు ఇచ్చి సంపదను సృష్టించే శ్రమజీవులకు పన్నుల భారం మోపుతున్నారు**

**జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు తక్షణమే పూర్తి చేయాలి**

**సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26(నమస్తే ఉదయం) మత రాజకీయాలతో దేశ ప్రయోజనాలు దెబ్బతిని తీవ్ర విఘాతం ఏర్పడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పేర్కొన్నారు. దేశంలో బడా కార్పొరేట్ సంపన్నులకు వ్యాపార దిగ్గజాలకు రాయితీలు, బ్యాంకు రుణాల మాఫీలు చేస్తున్న మోడీ ప్రభుత్వం దేశ సంపద సృష్టికర్తలైన శ్రమజీవులకు మాత్రం తరతరాలుగా శ్రమ దోపిడికి గురి చేస్తూ మోయలేని భారాలు మోపడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ఆరోపించారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఖాసిం అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ గద్వాల మండల మూడో మహాసభకు ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు :-దేశంలో సగటు జాతీయ ఆదాయంలో 80 శాతం ఆదానీ అంబానీ లాంటి కుబేరుల చేతుల్లో సంపద కేంద్రకృతం అవుతుందని అన్నారు. దీని ఫలితంగా వ్యవస్థలో ప్రజల మధ్య తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెలకొన్నదని అన్నారు. దేశంలో మత రాజకీయాలు కేవలం బీజేపీ స్వార్థం కోసమే తప్ప దేశ అబివృద్ధికి కాదన్నారు ప్రజల మనుగడకు ఉపయోగపడనీ మతరాజకీయాలు సంక్షోభాలకు దారి తిస్తాయని అభివర్ణించారు. వెనుకబాటుకు నెలవైన నడిగడ్డ జిల్లా పెండిగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొత్తగా ఏర్పడిన జిల్లాకు సరైన వనరులు లేవని అనేక మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు అయినప్పటికీ సొంత భవనాలు, సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కనుక రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఏర్పడి వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా త్యాగాలు పోరాటాలు ప్రతి ఒక్కరూ నెమరువేసుకొని ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఆగష్టు 7, 8వ తేదీల్లో జరిగే గద్వాల జిల్లా సిపిఐ 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపుచ్చారు.అనంతరం మండల సీపీఐ నూతన కమిటీనీ ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు మండల కార్యదర్శి గా ఖాసిం, సహాయ కార్యదర్శులుగా వెంకటేస్,వేంకట్రాముడు, ఖాదర్ పాషా,వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గా 7మందిని కౌన్సిల్ సభ్యులుగా 15మందిని ఎన్నుకన్నట్లు మండల కార్యదర్శి ఖాసిం తెలిపారు లిఈ కార్యక్రమంలో ,%ూ×ుఖజ% జిల్లా కార్యదర్శి జి రంగన్న వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఖాసిం %ఖఅఎట% నాయకులు వెంకటేష్, సీపీఐ నాయకులు వెంకట్రముడు, ఖాదర్, కృష్ణ, పరమేష్ శేషన్న,ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, మస్తాన్, దర్శన్న, వెంకట్రముడు, ప్రభుదాస్, తిమ్మప్ప,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ పూర్తి స్థాయి కమిటీ

బుద్వేల్ జూలై 26 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ పూర్తి స్థాయి కమిటీ ని డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ శనివారం ప్రకటించారు. ఆ కమిటీ వివరాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు అందజేశారు. ఉపాధ్యక్షులుగా మల్లేశ్ చారి, టి.మల్లేశ్, పి.సురేందర్, సరితారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా యు. పవన్, ఎస్. రాజశేఖర్ రెడ్డి , కార్యదర్శులుగా డి.కవిత, విష్ణువర్ధన్ రెడ్డి, బి.అంబిక, డి.పర్వతాలు యాదవ్, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎల్ వెంకటేశ్, నర్సింహ్మా, జ్ఞానేశ్వర్, జంగయ్య, సాగర్ రెడ్డి, ముత్యం రెడ్డి, విజయ్ కుమార్ , ప్రకాశ్ రెడ్డి, శివశంకర్ ముదిరాజ్ లు నియమితులైనారు.



రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ పూర్తి స్థాయి కమిటీ వివరాలను బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు అందచేస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్



## రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

కూకట్‌పల్లి, జూలై 26 (నమస్తే ఉదయం) అత్యధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సంబంధిత అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్, లేక్ వ్యూ కాలనీ మెయిన్ రోడ్ వద్ద జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)తో కలిసి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పై నీరును మోటార్ సాయంతో క్లియర్ చేస్తున్న పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వకుండా చూసేందుకు చర్యలు ప్రారంభించిన సందర్భంగా త్వరితగతిన నీళ్ళను మళ్ళించి, ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని చెప్పడం జరిగింది అని, అలానే ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ల, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హైదర్ నగర్ డివిజన్ లో రోడ్ల నిర్వహణ, గుంతల భర్తీ వంటి పనులను ప్రజలకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం సూపర్వైజర్ గురు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26(నమస్తే ఉదయం)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గద్వాల మండలం పరమాల గ్రామ పంచాయతీలో లీగల్ కౌన్సిల్స్ మార్గదర్శకత్వంలో రైతుల కోసం రైతు చట్టాలు , సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు లభించే ప్రభుత్వ పథకాల గురించి, రైతు చట్టాలపై మౌలిక అవగాహన, భూముల రక్షణ, రైతు భీమా, న్యాయ సహాయం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. రైతులకు సంబంధించిన సమస్యలు, హక్కులు మరియు లబ్దిదారులుగా వారు పొందగలిగే పథకాలను వివరించారు. కార్యక్రమం అనంతరం రైతుల ప్రశ్నలకు నేరుగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా, రైతుల హక్కుల పరిరక్షణకు న్యాయ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, నిరుపేద రైతులకు ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ రైతులకు చట్టపరమైన అవగాహన పెరిగి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, శ్రీ డి. లక్ష్మణ స్వామి, పంచాయతి సెక్రటరీ తిరుమలేష్, అగ్రికల్చర్ అధికారి, స్థానిక రైతులు పాల్గొన్నారు.




## నాణ్యమైన భోజనం పెట్టాలి

**కేజీబీవీల జిల్లా ఇంచార్జి హంపయ్య**

కేటిదొడ్డి, జూలై 26(నమస్తే ఉదయం) విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేజీబీవీల జిల్లా ఇంచార్జి హంపయ్య అన్నారు. శనివారం కేటిదొడ్డి కేజీబీవీని ఎంఈఓ తో కలిసి జిల్లా ఇంచార్జి హంపయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచాలని, మరుగు దొడ్లు, బాత్‌రూంలు పరిశుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాజా కూరగాయలు, ఆకుకూరలతో భోజనం వడ్డించాలన్నారు. ఆయన వెంటా ఎస్ఓ పద్మావతి, సిబ్బంది ఉన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్స చేసిన గద్వాల్ ప్రభుత్వ డాక్టర్లు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26 (నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరుదైన చికిత్స చేశారు జిల్లా ఆసుపత్రి వైద్యులు 20 ఏళ్లుగా కడుపు నొప్పితో ఇబ్బంది పడుతున్న మహిళకు హెర్నియ ఆపరేషన్ లో భాగంగా 4 గంటల పాటు శ్రమించి ముడుచుకుపోయిన పేగులను విడదీసి ఆపరేషన్ నిర్వహించారు. సర్జరీ అనంతరం మహిళ ఆరోగ్యంగా ఉందని డాక్టర్లు తెలిపారు.అలాగే ఉ మ్మ నీరు ఎక్కువగా ఉండటంతో ఓ మహిళకు ఆపరేషన్ చేసి బిడ్డకు జన్మనిచ్చిందని ఆ తర్వాత ఇబ్బంది పడటంతో మహిళ క్రిటికల్ పొజిషన్లో ఆసుపత్రికి రాగ ఆమెకు కూడ చికిత్స చేసి ఇబ్బంది పడిన మహిళను ఆపరేషన్ చేసి సక్సెస్ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్ విపంచి,డాక్టర్ కేచరి,డాక్టర్ విజయ భాస్కర్,డాక్టర్ స్పందన పాల్గొన్నారు.




## విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణి

కేటిదొడ్డి, జూలై 26 ( నమస్తే ఉదయం)హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కేటిదొడ్డి కేజీబీవీలో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా కేజీబీవీ ల జిల్లా ఇంచార్జ్ హంపయ్య, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు హాజరై విద్యార్థినిలకు పంపిణి చేశారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగపరచుకొని మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డి, ఎస్ఓ పద్మావతి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి

**మొదటి పేజీ తరువాయి...**

లేకుంటే ప్రత్యేక తెలంగాణ సాకారం అయ్యేది కూడా కాదని వెల్లడించారు.

వారి స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగాలి : ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని అన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారని పెర్కోన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చింది : కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు అమోఘమని, ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇవ్వాళ ఏ ప్రతిపక్ష పార్టీకైనా మంచి చేస్తున్నాయని కొనియాడారు. 1969- 2019 వరకు 50 ఏళ్లు ప్రజల కోసమే కృషి చేశారని తెలిపారు. ఆయన కల్వకుర్తి ఎంఎల్ఏగా ఉన్నప్పుడు అక్కడ కరెంట్ తేవడానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. గొప్ప వక్త అందుకే ఆయనకు ఉ త్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు.

## విద్యారంగంలో సమూల మార్పు కోసం కృషి

**మొదటి పేజీ తరువాయి...**

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, ఇవి ఈ రాష్ట్రగతినే మార్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని భట్టి తెలిపారు. ఈ దేశానికి ప్రధాని పీవీని అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకే దక్కిందన్నారు. అనేకమంది బ్యూరోక్రాట్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులను, మేధావులను ఉస్మానియా యూనివర్సిటీ అందించింది అన్నారు. ఇక్కడ చదువు పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులు ఉద్యోగాలు పొంది కుటుంబాలకు అండగా ఉండటమే కాదు విధాన నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.మార్క్సిజం, మావోయిజం, గాంధీ ఇజం అన్ని భావాలు మధనం జరిగితేనే నిజమైన యూనివర్సిటీ అన్నారు. మీ వాదనతో నేను ఏకీభవించకపోవచ్చు కానీ మీరు చెప్పే హక్కును ప్రాణం ఉన్నంత వరకు రక్షిస్తా అని ఒక ఫిలాసఫర్ అన్నారంటూ ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. యూనివర్సిటీలో జరగాల్సిన చర్చ, భావ స్వేచ్ఛ దశాబ్ద కాలంగా లేకుండా పోవడంతో ఈ రాష్ట్రానికి నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఎనర్జీ, ఎడ్యుకేషన్ ప్రపంచానికి దిక్సూచిగా మారాలి అని అభిప్రాయపడ్డారు. ఇటీవల తాము చేపట్టిన సమగ్ర ఆర్థిక ,సామాజిక, రాజకీయ, విద్య మరియు కుల సర్వేలో అభివృద్ధికి ఉత్పత్తి రంగం అయిన భూమికంటే చదువు కూడా అభివృద్ధికి అతి ముఖ్యమైన అంశమని తేలిందని తెలిపారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం

## రాజేంద్రనగర్ కోర్టుల సీనియర్ సివిల్ జడ్జి కె రాధిక

బుద్వేల్, జూలై 26 (నమస్తే ఉదయం): మాదక ద్రవ్యాల నుంచి యువత దూరంగా ఉం డాలని రాజేంద్రనగర్ కోర్టుల సీనియర్ సివిల్ జడ్జి కె. రాధిక అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మాధక ద్రవ్యాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహిం చారు. యువత లో డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. యువత తో పాటు సమాజంలో ఉన్న చాలా మంది డ్రగ్స్ కు బానిసలౌతున్నారని, అయితే దాని వల్ల కలిగే చెడు ప్రభావాలకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడితే వారి జీవితాలను ఎనాశనం చేసుకున్నట్లేనన్నారు. చెడు అలవాట్లకు బానిసలై యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యారులకు మాదక ద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండాలని మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలపి ముందుకు సాగాలన్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నీలిమ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవీణ్ నాయక్, రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి, రాజేం ద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీ హెచ్ రాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తి కె రాధిక


అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు



# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26 (నమస్తే ఉదయం)ప్రభుత్వ ఆసుపత్రులలో మాతృ మరణాలు సంభవించకుండ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్
బి.ఎం. సంతోష్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాలపై, వైద్య సిబ్బందికితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడా కూడా మాతృ మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పని చేయాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మాతృ మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, సమన్వయం చేసుకుంటూ గర్భిణీ స్త్రీలను, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వరాదని ఒకవేళ ఇచ్చినచో అటువంటి ఆర్.ఎం.పి. లపై క్రిమినల్ కేసు నమోదు చేయమని జిల్లా వైద్యాధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బింగిదొడ్డి గ్రామంలో బాలింతకు, డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఆర్.ఎం.పి. వైద్యుడు ఇంటిదగ్గర ఇంజక్షన్ వేయడం ద్వారా బాలింత మృతి చెందడం జరిగిందని, ఆ బాలింత మృతికి కారణమైన ఆర్ఎంపిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్ జిల్లా వైద్య అధికారికి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారులు ఫీల్డ్ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, హై రిస్క్ లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను, బాలింతలను ప్రతిరోజు తప్పనిసరిగా గృహ సందర్శన చేసి మాతృ మరణాలను అరికట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యాధికారులు, మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ బృందం జిల్లాల్లోని అన్ని ప్రైవేట్ ఆసపత్రులను సందర్శించి ప్రైవేట్ ఆసుపత్రులలో యాజమాన్యం వారు స్టెరైజ్డ్ ఆపరేషన్ మెజర్స్ పాటిస్తున్నారా లేదా అని చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రసూన రాణి, ఇటిక్యాల ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డా. రాధిక, గట్టు ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డా. రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, తిరుమలేష్ రెడ్డి , నరసయ్య, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

బుద్వేల్, జూలై 26(నమస్తే ఉదయం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలపై రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో శు క్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీఎన్ఎస్ 356(2), 353(బి), 352 సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేశారు. ఇదే విషయాన్ని బొక్క ప్రభాకర్ రెడ్డి ని వివరణ కోరగా పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసింది నిజమేనన్నారు.



# ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

## జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26 (నమస్తే ఉదయం)జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి సూచించారు.శనివారం జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారీ వర్షాలు కురుస్తున్నందుకు జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది ప్రమాదాలు జరగకుండా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రజలు వెళ్లకుండా దారి మళ్ళించాలని అందుకు ఫ్లెక్సీ, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, త్రాగునీరు కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ స్పందిస్తూ, జిల్లాలో మామూలు సాధారణ వర్షపాతం నమోదైనదని, ప్రమాదకరమైన పరిస్థితులు లేవని తెలిపారు. అయినప్పటికిని జిల్లాలోని అన్ని మండలాలలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న పాత గృహాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాంతాలలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను సరి చేయడంతో పాటు క్లోరినేషన్ చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఫ్రైడే ఫ్రైడేగా నిర్వహిస్తూ, మురికి కాల్వలను పరిశుభ్రం చేయడం జరుగుతుందని, రోడ్లపై మురికి నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. డెంగు మలేరియా చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండ అన్ని తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని వారికి అవసరమైన యూరియా, ఫర్టిలైజర్ లను అందుబాటులో ఉంచమని తెలిపారు. ప్రస్తుతము జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే 6052 కొత్త కార్డులు మంజూరు చేసి గ్రామ సభలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 29 వేల మంది పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసు శాఖ కూడా అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉందని, సాధారణ వర్షపాతం నమోదు అయినందున ఇక్కడ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ ప్రగతి, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, డి.ఎస్.పి. మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.


గుంతలమయంగా మారిన బుద్వేల్ చంద్రశేఖర్ డాక్టర్ ఆసుపత్రి నుంచి సాయి కృష్ణ కాలనీ కి వెళ్ళే దారి


అధ్వాన్నంగా తయారైన వికాస్ స్కూల్ నుంచి బొడ్రాయి మీదుగా బాగవతి గూడ వెళ్ళే దారి

# బుద్వేల్, సాయి కృష్ణ కాలనీలలో రోడ్లు అధ్వాన్నం

బుద్వేల్, జూలై 26 (నమస్తే ఉదయం): జూలై 20న రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జరిగిన బోనాల వేడుకలకు గుంతలు పడిన రోడ్లన్నింటిలో జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరిం గ్ విభాగం అధికారులు బీటీ ప్యాచ్ వర్క్ చేయించారు. బోనాలు ముగిసి ఏడు రోజులు మాత్రమే అయ్యింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్ని తిరిగి గుంతల మయంగా తయారైనారు. అధికారులు గుంతలు పడిన రోడ్లలో వేయించిన బీటీ ప్యాచ్ వర్క్ కనిపించకుండా పోయింది. ఇదే పరిస్థితి బుద్వేల్ రహదారులలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. బుద్వేల్ లోని జలమ ండలి కార్యాలయం నుంచి సాయి క్రిష్ణకాలనీ కి వెళ్లే రహదారిలో చంద్రశేకర్ డాక్టర్ ఆసుపత్రి దాటాక ఉన్న రోడ్డు అద్వాన్నంగా తయారైంది. రోడ్డుపై పడ్డ గుంతలలో వాహనాలు వెళ్లాలంటేనే ఇబ్బంగా మారింది. బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం నుంచి వికాస్ స్కూల్, బొడ్రాయి మీదుగా భాగవతీగూడ వెళ్లే రహదారి సైతం గుంతల మయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇదే పరిస్థితి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని బస్తీలలో నెలకొంది. లక్షలాది రూపాయాలతో ప్యాచ్ వర్క్ పనులు చేపట్టి ఏడు రోజులు కాక ముందే అవి పాడై పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పనులు చేసేటప్పుడు పర్యవేక్షణ ఉంచాలని కోరుతున్నారు.

### వర్షం ఆగాక ప్యాచ్ వర్క్ చేయిస్తాం: ఏ ఈ వేణు గోపాల్

ప్యాచ్ వర్క్ చేశాక 14 రోజులు వాహనాలు నడవకూడదు. అలా కాకుండా వెంటనే వాహనాలు నడుస్తుండడం, వర్షాలు పడుతుండడంతో ప్యాచ్ వర్క్ పాడైపోయి ఉంటుంది. వర్షం వెలిశాక తిరిగి ప్యాచ్ వర్క్ చేయిస్తాము.
సాయి కృష్ణ కాలనీ, బుద్వేల్ బొడ్రాయి రోడ్లకు అంచనాలు తయారు చేసి పంపించాం. అనుమతులు రాగానే కొత్త రోడ్డు వేస్తాం.
త్వరగా రోడ్లు వేయాలి: జి అంజయ్య గౌడ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు
బుద్వేల్ లో రోడ్లు వేయాలి. రోడ్లు సరిగా లేకపోవడంతో వాహనాలు నడిపే సమయంలో నడుము నొప్పి వస్తుంది. ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు స్పందించి వెంటనే బుద్వేల్ లో రోడ్లు వేయాలి.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ, జులై 26(నమస్తే ఉదయం): జిల్లా లోని లింఘలగణపురం మండలం బండ్ల గూడెం గ్రామం లోని అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లలను పరీక్షించారు అనంతరం రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందచేయాలని ప్రతిరోజు హాజరైన పిల్లల వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.పిల్లలకు ఉ ఒడిన ఆహార పదార్థాలను అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉ న్నందున చిన్నారులకు కూడా వేడి చేసి చల్లార్చిన త్రాగునీరు ఇవ్వాలన్నారు. పిల్లలను ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలన్నారు. అశ్రద్ధ తగదని తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణాలలో వస్తున్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని జాప్యం చేయరాదన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టేందుకు అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ అధికారి మత్రు నాయక్ ఈడియం గౌతమ్ రెడ్డి , ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురామకృష్ణ, సిడిపిఓ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వానమ్మ చినుకు వాలెమ్మా

చిగురించింది నువ్వుచేరిమొలకమ్మా “2”
నువ్వు మేఘాల పై నుంచి రాలమ్మా
పుడమి తల్లిని ముద్దాడినావమ్మా”2”
వెచ్చ, వెచ్చాని భూతల్లి నువ్వామ్మా
పచ్చ,పచ్చగా కనువిందునోయమ్మా”2”
పాడి, పంటకు నువ్వే దిక్కమ్మా
పల్లె పైరుకు నువ్వే మొకుమ్మా “2”
ప్రతి ప్రాణికి సంజీవి నువ్వామ్మా
పని మొదలకు తొలిమెట్టు నీవ్వామ్మా “2”
వాగు వంకలు గలగల నోయమ్మా
పశు పక్షులకు ఆహ్లాదవోయమ్మా “2”
చెట్టు గట్టుకు పచ్చాని రంగమ్మా
నీ రాకే ఆనందమొయమ్మా.”2”

రచన-జిల్లేపల్లి ఉపేందర్



# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (నమస్తే ఉదయం) అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ , జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ లోని తార కన్వెన్షన్ హాలులో అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 27 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 10 వేల 50 మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.తెల్ల రేషన్ కార్డులకు మంచి డిమాండ్ ఉందని, కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నందున రేషన్ కార్డులకు ప్రస్తుతం చాలా ప్రాధాన్యత ఉన్నదని ఆయన అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని,



సొంతింటి కలను సాకారం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధన తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ.22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోకి రోడ్ల అభివృద్ధికి వంద కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధి రోడ్ల అభివృద్ధికి 25 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,572 కొత్త రేషన్ కార్డులతో పాటు 1 లక్షా 51 వేల మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంట వెంటనే బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉ ండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం అందజేస్తున్న ఘనత మనదే అని ఆయన అన్నారు.స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఇంకా మూడు మండలాలు, మూడు మునిసిపాలిటీ పరిధిలో మిగిలి ఉన్న రేషన్ కార్డుల పంపిణీ రానున్న వారంలోపు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం గోపీకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంను సందర్శించి తనిఖీ చేసిన జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్. చౌహాన్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 26 (నమస్తే ఉదయం) వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని, అలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా పోలీస్ కార్యాలయం ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సి. ఐ రవి బాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. ఆలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లను సందర్శించి వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్



చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో డి . ఐ.జి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల అంచనాలను చేరుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల నందు 5 ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు.

### జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలు

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీ కి వచ్చిన గౌరవ డి. ఐ. జి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.

జిల్లా పోలీస్ కార్యాలయం లో వివిధ విభాగాలు అయిన ఎస్ బి , డి సి ఆర్ బి రికార్డులను, %ూ%- సెక్షన్, %దీ%- సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఎం టి సెక్షన్ రికార్డ్స్, హొం గార్డ్స్ రిజిష్టర్ లను , డాగ్ స్క్వాడ్ రికార్డులను , రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ, డి. ఐ. జి కి వివరించారు. కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతు పోలీస్ సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డి . ఐ.జి సంతృపి వ్యక్తం చేశారు. తెలంగాణ వనమాహొత్సవం కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అలంపూర్ సర్కిల్ కార్యాలయం, అలంపూర్ మరియు గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ తో కలిసి మొక్కలు నాటారు. అలాగే ప్రతి పోలిశాఖ భూములలో మరియు పోలీస్ స్టేషన్ అవరణంలో వనమాహొత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై. మొగులయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ ఏ . ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్ , గద్వాల్ , శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు సిసి లోహిత్ రెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ, జులై 26(నమస్తే ఉదయం): జిల్లా లోని లింగాల గణపురం మండలం బండ్ల గూడెం గ్రామంలో వన మహొత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ బండ్లగూడెం గ్రామంలో వన మహొత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధికారులు స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కను నాటారు.స్వయం సహాయక సంఘాల మహిళలందరూ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి ఇంటికి ఇండ్లలో పెంచుకునే 6 మొక్కలను మహిళలకు అందజేస్తూ అందజేసిన ప్రతి మొక్క నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క మొక్క కూడా వృధా కానీయరాదన్నారు. పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింపబడుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు.అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.



వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

# ఉన్నత చదువులే.. ఉజ్వల భవిష్యత్‌కి పునాది

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.. ప్రత్యేక తరగతులు పెట్టండి ప్రతీ సబ్జెక్ట్ లో... ప్రతీ విద్యార్థి ప్రతిభ చూపించాలి

జనగామ, జులై 26(నమస్తే ఉదయం): విద్యార్థులు బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు శనివారం జిల్లా లోని జనగామ మండలం పెంబర్తి గ్రామం లోని మహాత్మ జ్యోతి రావు పూలె బాలికల రెసిడెన్షియల్ పాఠశాల , కళాశాల ను శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి... ఎంత మంది



విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్

ఈరోజు హాజరయ్యారు, ఎంత మంది లీవ్ లో ఉన్నారని చూసి...అనంతరం కిచెన్ లో ఉండే వంట సరుకులను పరిశీలించారు.గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలని, కిచెన్ ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వంట కి ఉపయోగించే ప్రతీ వస్తువు ని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థుల వద్దకు కలెక్టర్ వెళ్లి వారి అభ్యాసన సామర్థ్యలను పరీక్షించారు.ఎవరికి ఏ సబ్జెక్ట్ అంటే ఇష్టం.. ఏది కాస్త ఇబ్బంది గా అనిపిస్తుందని... ప్రతీ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మరింత ఎక్కువ సమయం కేటాయించి... ఏ సబ్జెక్ట్ లో వెనుకపడి ఉన్నారో... తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులని నిర్వహించాలని ప్రిన్సిపాల్ లలిత కి కలెక్టర్ సూచించారు. బాగా చదువుకుంటేనే... కేరిర్ బాగుంటదని... ఒకరి మీద ఆధారపడాలిసిన అవసరం రాదని.. మీ తల్లిదండ్రులకు ఏ కష్టం లేకుండా చూసుకునే స్థాయి కి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ భోజన్న, మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల , కళాశాల డి సి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



ఒడిషాలోని భువనేశ్వర్ లో నిర్వహించిన 'నేషనల్ వర్క్ షాప్ ఆన్ ట్రాన్స్ ఫార్మింగ్ కోర్ శానిటేషన్ వర్క్ లో ప్రసంగిస్తున్న జలమండలి ఈడి

# పారిశుద్ధ్య కార్మికులకు గౌరవభరిత జీవనోపాధి

### జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

### జాతీయ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి ఈడి

భువనేశ్వర్, జూలై 26(నమస్తే ఉదయం) ఒడిషాలోని భువనేశ్వర్ లో నిర్వహించిన 'నేషనల్ వర్క్ షాప్ ఆన్ ట్రాన్స్ ఫార్మింగ్ కోర్ శానిటేషన్ వర్క్: సేఫ్టీ, డిగ్నిటీ అండ్ ఇన్క్లూజన్' అనే జాతీయ శిక్షణా కార్యక్రమంలో.. జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు.ఈ వర్క్ షాప్ ను ఒడిషా రాష్ట్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సంయుక్తంగా.. అర్బన్ మేనేజ్మెంట్ సెంటర్ సహకారంతో నిర్వహించింది. పారిశుద్ధ్య పనుల్లో భద్రత, గౌరవంతోపాటు సమానత కల్పించే దిశగా మార్పులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టింది.ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో జలమండలి చేపడుతున్న యాంత్రిక సీవరేజ్ లైన్ల నిర్వహణ విధానాలు, పారిశుద్ధ్య సిబ్బందికి అందజేస్తున్న భద్రతా పరికరాల గురించి ఈడీ ప్రస్తావించారు. అలాగే, సిబ్బంది భద్రత కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు, వారి మనోభావాలకు గౌరవం ఇచ్చే విధంగా చేపట్టిన చర్యలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంతో.. పారిశుద్ధ్య కార్మికులకు గౌరవభరిత జీవనోపాధిని కల్పించడం, అలాగే దేశం నుండి మానవ సహిత పారిశుద్ధ్య పనుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే దిశగా ముందడుగు పడాలని ముఖ్య ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బూత్‌స్థాయి స్థాయిలో పార్టీని పటిష్టపరిచాలి

### బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజభూపాల్ గౌడ్

### రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి నూతన కమిటీని ప్రకటించిన రాజ భూపాల్ గౌడ్

రాజేంద్రనగర్,జులై26(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజభూపాల్ గౌడ్ అన్నారు.బూత్‌స్థాయి లో బీజేపిని బలోపేతం చేయాలని పతంగి రాజభూపాల్ గౌడ్ కోరారు.రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు.సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.డివిజన్ పూర్తిస్థాయి కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుం దన్నారు.ఉపాధ్యక్షులు మల్లేష్ చారి,తొండుపల్లి



బిజెపి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ డివిజన్ కమిటీని అందజేస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్

మల్లేష్,పి.సురేందర్,సరిత రెడ్డి,జనరల్ సెక్రటరీ యు.పవన్, రాజశేఖర్ రెడ్డి,సెక్రటరీ కవిత,విష్ణువర్ధన్ రెడ్డి, అంబిక,డి.పర్వతాలు యాదవ్,ట్రెజర్ శ్రీనివాస్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్స్ మెంబర్స్ ఎల్.వెంకటేష్, నర్సింహ్మా, జ్ఞానేశ్వర్,జంగయ్య,సాగర్ రెడ్డి,ముత్యం రెడ్డి,విజయ్ కుమార్,ప్రకాష్ రెడ్డి,శివశంకర్ ముదిరాజ్,తదితరులు ఉన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ, జులై 26 (నమస్తే ఉదయం): రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క లతో కలిసి హైదరాబాద్ లోని సచివాలయంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశంలో జనగామ జిల్లా మాజీ శాసన సభ్యులు, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు..



కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన భీమ చంద్రకాంత్ ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

# కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా భీమ చంద్రకాంత్

కొత్తకోట, జులై 26 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా భీమ చంద్రకాంత్ ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘానికి ఎన్నికల అధికారిగా భీమ ప్రభాకర్ ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 8 మంది అధ్యక్ష పోటీలో పాల్గొనగా నిన్నటి వరకు ఆరుగురు స్వచ్ఛందంగా విరమించుకొనగా అంతిమ పోరులో భీమ చంద్రకాంత్ , విశ్వనాథం వెంకట రమణ నిలిచారు . శనివారం ఉదయం 9:00 గం' ల నుండి 1':00 గం' వరకు ఓటింగ్ జరిపి అనంతరం గం' 3:00 కు కౌంటిగ్ ప్రక్రియ ప్రారంభించారు . మొత్తం 820 ఓట్లకు గాను 590 పోల్ అవగా గెలిచిన అభ్యర్థి భీమ చంద్రకాంత్ కు 454 ఓట్లు , రమణ కు 131 వచ్చాయి, 323 ఓట్ల ఆధిక్యం తో భీమ చంద్రకాంత్ విజయం సాధించాడని ఎన్నికల అధికారి భీమ ప్రభాకర్ ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా కొత్తకోట పట్టణ ఆర్యవైశ్యులు భీమ రాధిక చంద్రకాంత్ దంపతులను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చంద్రకాంత్ టీమ్ విశ్వనాథం శంకర్ , మెడిశెట్టి రాజు , ఎలిశెట్టి నాగరాజు , బుశెట్టి శ్రీనివాసులు , గుంత రమణ , చేపర్తి విజయ్ , నరహరి , భీమ వాసు తదితరులు వెంటవుండి చంద్రకాంత్ గెలుపుకు సహకరించారు.



# ఈ నెల 30న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కొత్తకోట పట్టణానికి రాక

కొత్తకోట, జూలై 26(నమస్తే ఉదయం) ఈ నెల 30న కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల వనపర్తి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. పెన్షన్ పెంచకపోవడమంటే 50 లక్షలకు పైగా ఉన్న పేదలను దగా చేయడమే. పెన్షన్ దారుల బాధలు ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదు.., కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా.19 నెలల్లో 19 వేల కోట్ల వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల డబ్బుల్ని పక్కదారి పట్టిచిర్రు, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసిర్రూ. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి. తమ మేనిఫెస్టో ప్రకారమే వికలాంగులకు 6వేలు, చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలి. కొత్తకోట మండల కేంద్రంలో పాలెం గ్రామంలో విహెచ్పిఎస్ హుఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల సమావేశం గిరన్న మిద్దె రాములు మాదిగ గార్ల తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ.. పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కొత్తకోట పట్టణ కేంద్రంలో నందు చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ కొమ్ము చెన్నకేశవులు మాదిగ గట్టు స్వామి మాదిగ మొలకలపల్లి పరుషరాముడు మాదిగ , మిద్దె రాములు మాదిగ , నాగన్న మన్నెంకొండ బాలమ్మ గుడిసె లక్ష్మి మహిళలు, వృద్ధులు, వితంతువుల తదితరులు పాల్గొన్నారు.





ఎదిరె బాలయ్య భార్య చెన్నమ్మ కు ఆర్థిక సహాయం చేస్తున్న బాలయ్య మిత్రులు

# బాల్య మిత్రుడు ఎదిరె బాలయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

బుద్వేల్, జూలై 26(నమస్తే ఉదయం): షాబాద్ గ్రామ నివాసి, ఎదిరె బాలయ్య ఈ నెల 9వ తేదీన అనారోగ్యం తో మరణించాడు. స్పందించిన చిన్న నాడు కలసి చదువుకున్న మిత్రులు రజిత, శశికళ, రమా దేవి, ప్రశాంతి, మంజుల, ప్రేమలీల, పి రమా రాజయ్య, డి .నర్సింలు, అనిల్ కుమార్, యాదయ్య, బల్వంత్ రెడ్డి, మల్లేష్, నాగరాజు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ లు రూ 9వేలు మరణించిన బాలయ్య భార్య చెన్నమ్మ కు అందచేశారు. నందిగామ మండలం మసీదు మామిడిపల్లి లోని చెన్నమ్మ తల్లి గారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. మిత్రుల తరపున అరే మల్లేష్, పామేనా ప్రవీణ్ కుమార్ లు ఈ మొత్తాన్ని చెన్నమ్మ కు అందజేయడం జరిగింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733